# <u>ఎన్.టి.ఆర్. జిల్లా పోలీస్ కమిషనర్ వారి కార్యాలయము, విజయవాడ.</u>

పత్రికా ప్రకటన. తేదీ.**24.05.2025**.

## <u>మోటారు వాహన చట్ట నిబంధనలపై అవగాహన సదస్సు.</u>

నగర పోలీసు కమిషనర్ శ్రీ ఎస్.వి.రాజ శేఖర బాబు ఐ.పి.ఎస్.గారి ఆదేశాల మేరకు ట్రాఫిక్ ఏ.డి.సి.పి. శ్రీ ఎ.వి.ఎల్. ప్రసన్న కుమార్ గారి ఆద్వర్యంలో నగరంలోని స్విగ్గీ, జొమాటో రన్నర్స్, వాహనాలకు నెంబర్ ప్లేట్ స్టిక్కరింగ్ చేసే షాప్ ఒనర్స్ మరియు కార్ల అద్దాలకు బ్లాక్ ఫిల్మ్ లను ఏర్పాటు చేయు షాప్ ఒనర్స్ లతో ఈ రోజు పోలీసు కమాండ్ కంట్రోల్ రూమ్ నందు మీటింగ్ నిర్వహించి, వారికీ రహదారి భద్రతా నియమాలు , MV Act చట్టాల మీద అవగాహన కల్పించినారు.

ఈ సంధర్బంగా ట్రాఫిక్ ఏ.డి.సి.పి. శ్రీ ఎ.వి.ఎల్. ప్రసన్న కుమార్ గారు మాట్లాడుతూ.... నగరంలో స్విగ్గీ, జొమాటో రన్నర్స్ కచ్చితంగా డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలి. హెల్మెట్ తప్పక ధరించాలి. వారి మోటార్ సైకిల్ యొక్క అన్ని రికార్డ్స్ valid గా ఉండాలి. త్వరగా డెలివర్ చేయాలనే ఆతృతతో హై స్పీడ్ గా వెళ్ళడం, ర్యాష్ డ్రైవింగ్ చేయడరాదని, one way violation చేయరాదు. తప్పనిసరిగా రోడ్డు బద్రతా నియమాలను పాటించి సురక్షితంగా ప్రయాణం చేయాలని తెలియజేశారు.

అధేవిధంగా వాహనాలకు నెంబర్ ప్లేట్ స్టిక్కరింగ్ చేసే షాప్ ఒనర్స్ మరియు కార్ల అద్దాలకు బ్లాక్ ఫిల్మ్ లను ఏర్పాటు చేయు షాప్ ఒనర్స్ లతో మాట్లాడుతూ ........ మోటారు వాహనాల చట్టం సూచించిన రంగు మరియు సైజులలో మాత్రమే నెంబర్ ప్లేట్స్ పై నెంబర్లు స్టిక్కరింగ్ చేయాలని, మరే ఇతర బొమ్మలుగానీ, సూక్తులు గాని నెంబర్ ప్లేట్స్ పై అతికించ రాదని, ఆర్.సి. చూసి అందులో ఉన్న నెంబర్ మాత్రమే నెంబర్ ప్లేట్స్ పై అతికించాలని, రాంగ్ నెంబర్ ప్లేట్స్ తయారు చేయరాదని, అలా చేసిన ఎడల అది క్రిమినల్ కేసు అవుతుందని తెలియజేశారు.

కార్ల అద్దాలకు బ్లాక్ ఫిల్మ్ లను అతికించే వాళ్ళు, ఖచ్చితంగా 70% visibility ఉండేలా మాత్రమే బ్లాక్ ఫిల్మ్ అతికించాలని, ఒక వేళ కారు ఒనర్ అంతకు మించి డిమాండ్ చేస్తే పోలీసుల దృష్టికి తీసుకురావాలని, విజిబిలిటీ లేని బ్లాక్ ఫిల్మ్ వల్ల కారు డోర్స్ లాక్ అయి అందులో చిక్కుకున్న పిల్లలు ఊపిరి ఆడక మరణించిన ఉదాహరణలు కూడా ఉన్నాయని తెలియజేస్తూ పలు సూచనలు సలహాలను అంధించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎ.సి.పి. వంశీధర్ గారు, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్లు, మరియు సిబ్బంది పాల్గొన్నారు.

* * *